**విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ అంశములపై నిర్ణయము కొరకు ది.31-05-2014న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/1715- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన గోవిందరాజులు మార్కెట్ పార్కింగ్ ప్రదేశములో పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలముపాటు లీజుకిచ్చుటకుగాను ది.25-02-2014న బహిరంగ వేలము నోటీసును దినపత్రిక నందు ప్రచురించడమైనది. సదరు వేలము నోటీసు ప్రకారము ది.06-03-2014న సీల్టు టెండర్లు పిలువబడినవి. సదరు పార్కింగ్ ప్రదేశము నిమిత్తము సింగిల్ టెండరు దాఖలు చేయబడినది. **ది.06-03-2014వ తేది సాయంత్రం గం.4.00.లకు బహిరంగ వేలము నిర్వహించి టెండర్లు తెరవడమైనది.** సింగిల్ టెండరుదారుడైన శ్రీ ఎ.మహాలక్ష్మాల రావు గారు ఆఫరు చేసిన గుడ్‌విల్ వివరములు క్రింది పట్టికలో చూపబడినవి.

<u>గోవిందరాజులు మార్కెట్ పార్కింగ్ ప్రదేశము:-</u>

| వ.నెం | సింగిల్ టెండరుదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన అప్‌సెట్ వాల్యూ రూ. | బహిరంగ వేలము నందు టెండరుదారుడు ఆఫరు చేసిన మొత్తము రూ. | టెండరు నందు ఆఫరు చేసిన మొత్తము రూ. | చెల్లించిన ఇ.యం.డి మొత్తము రూ. |
|---|---|---|---|---|---|
| **1** | **ఎ.మహాలక్ష్మాలరావు** | 8,00,000/- | **8,05,000/-** | 8,02,999/- | 2,00,000/- |

పై తెలిపిన స్టేట్‌మెంటు ప్రకారము సింగిల్ టెండరుదారుడు ఆఫీసు వారు నిర్ణయించిన అప్‌సెట్ వాల్యూ కంటే హెచ్చు మొత్తమును బహిరంగ వేలము నందు ఆఫరు చేసియున్నందున **శ్రీ ఎ.మహాలక్ష్మాలరావు** గారికి గోవిందరాజులు మార్కెట్ పార్కింగ్ ప్రదేశములో పార్కింగ్ ఫీజును వసూలు చేయు కాంట్రాక్టును స్వాధీనము చేసిన తేది నుండి ఒక సంవత్సర కాలము లీజుకు ఇచ్చుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కొరకు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.ఎన్2-150534/2013)

2/1716- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన మినర్వకేఫ్ ముందు భాగము మరియు పోలిస్ క్వార్టర్స్ ప్రహరి గోడవైపు ప్రదేశములలో పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలముపాటు లీజుకిచ్చుటకుగాను ది.25-02-2014న బహిరంగ వేలము నోటీసును దినపత్రిక నందు ప్రచురించడమైనది. సదరు వేలము నోటీసు ప్రకారము ది.06-03-2014న సీల్టు టెండర్లు పిలువబడినవి. సదరు పార్కింగ్ ప్రదేశము నిమిత్తము సింగిల్ టెండరు దాఖలు చేయబడినది. **ది.06-03-2014వ తేది సాయంత్రం గం.4.00.లకు బహిరంగ వేలము నిర్వహించి టెండర్లు తెరవడమైనది.** సింగిల్ టెండరుదారుడైన శ్రీ మరుపిళ్ల శివకుమార్ గారు ఆఫరు చేసిన గుడ్‌విల్ వివరములు క్రింది పట్టికలో చూపబడినవి.

**మినర్వకేఫ్ ముందు భాగము మరియు పోలీస్ క్వార్టర్స్ ప్రహరి గోడవైపు ప్రదేశములు:-**

| వ. నెం | సింగిల్ టెండరుదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన అప్‌సెట్ వాల్యూ రూ. | బహిరంగ వేలము నందు టెండరుదారుడు ఆఫరు చేసిన మొత్తము రూ. | టెండరు నందు ఆఫరు చేసిన మొత్తము రూ. | చెల్లించిన ఇ.యం.డి మొత్తము రూ. |
| --- | --- | --- | --- | --- | --- |
| 1 | శ్రీ మరుపిళ్ల శివకుమార్ | 1,92,720/- | **1,95,000/-** | 1,94,000/- | 48,180/- |

పై తెలిపిన స్టేట్‌మెంటు ప్రకారము సింగిల్ టెండరుదారుడు ఆఫీసు వారు నిర్ణయించిన అప్‌సెట్ వాల్యూ కంటే హెచ్చు మొత్తమును బహిరంగ వేలము నందు ఆఫరు చేసియున్నందున **శ్రీ మరుపిళ్ల శివకుమార్** గారికి మినర్వకేఫ్ ముందు భాగము మరియు పోలీస్ క్వార్టర్స్ ప్రహరి గోడవైపు ప్రదేశములలో పార్కింగ్ ఫీజును వసూలు చేయు కాంట్రాక్టును స్వాధీనము చేసిన తేది నుండి ఒక సంవత్సర కాలము లీజుకు ఇచ్చుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కొరకు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.ఎన్2-150534/2013)

3/1717- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన భవానిపురం లారీ స్టాండ్ పార్కింగ్ ప్రదేశములో పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలముపాటు లీజుకిచ్చుటకుగాను ది.25-02-2014న బహిరంగ వేలము నోటీసును దినపత్రిక నందు ప్రచురించడమైనది. సదరు వేలము నోటీసు ప్రకారము ది.06-03-2014న సీల్డు టెండర్లు పిలువబడినవి. సదరు పార్కింగ్ ప్రదేశము నిమిత్తము సింగిల్ టెండరు దాఖలు చేయబడినది. **ది.06-03-2014వ తేది సాయంత్రం గం.4.00.లకు బహిరంగ వేలము నిర్వహించి టెండర్లు తెరవడమైనది.** సింగిల్ టెండరుదారుడైన **శ్రీ యస్.వెంకట కనక సింహాచలం** గారు ఆఫరు చేసిన గుడ్‌విల్ వివరములు క్రింది పట్టికలో చూపబడినవి.

**భవానిపురం లారీ స్టాండ్ పార్కింగ్ ప్రదేశములు:-**

| వ. నెం | సింగిల్ టెండరుదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన అప్‌సెట్ వాల్యూ రూ. | బహిరంగ వేలము నందు టెండరుదారుడు ఆఫరు చేసిన మొత్తము రూ. | టెండరు నందు ఆఫరు చేసిన మొత్తము రూ. | చెల్లించిన ఇ.యం.డి మొత్తము రూ. |
| --- | --- | --- | --- | --- | --- |
| 1 | శ్రీ యస్.వెంకట కనక సింహాచలం | 14,40,000/- | -- | 14,45,499/- | 3,60,000/- |

పై తెలిపిన స్టేట్‌మెంటు ప్రకారము సింగిల్ టెండరుదారుడు ఆఫీసు వారు నిర్ణయించిన అప్‌సెట్ వాల్యూ కంటే హెచ్చు మొత్తమును సీల్డు టెండరు నందు ఆఫరు చేసియున్నందున **శ్రీ యస్.వెంకట కనక సింహాచలం** గారికి భవానిపురం లారీ స్టాండ్ పార్కింగ్ ప్రదేశములో పార్కింగ్ ఫీజును వసూలు చేయు కాంట్రాక్టును స్వాధీనము చేసిన తేది నుండి ఒక సంవత్సర కాలము లీజుకు ఇచ్చుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కొరకు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.ఎన్2-150534/2013)

4/1718- నగరపాలక సంస్థ, ఉద్యానవన శాఖకు సంబంధించి సెంట్రల్ డివైడర్స్, ట్రాఫిక్ ఐలాండ్స్పై గల మొక్కలకు వాటరింగ్ చేయుటకు సర్కిల్-I & III లందు అద్దె ప్రాతిపదికన ఒక్కొక్క వెహికల్ అవసరం కాగా సర్కిల్-II నందు రెండు వెహికల్స్ అనగా మొత్తం 4 వాటర్ ట్రాన్స్‌పోర్ట్ వెహికల్స్ అవసరమై ఉన్నవి.

ఒక్కొక్క వాటర్ ట్యాంకర్‌తో రోజుకు 8 ట్రిప్పుల వంతున ఆయా మొక్కలకు నీరు సరఫరా చేయవలసి ఉన్నది స్థానిక మార్కెట్ రేటు ప్రకారము Rc.E.E.III-116321/2014 నందు మంజూరు చేసిన రేటు ననుసరించి 4000 వేల లీటర్ల కెపాసిటీ గల ట్యాంకర్‌కు ఒక్కొక్క ట్రిప్పునకు రూ.234.75 లు చొప్పున అంచనా వేయగా మొత్తము 4 వెహికల్స్‌నకు సంవత్సరమునకు రూ.28,66,584/- వ్యయమగును. యిందు నిమిత్తం 2014-2015 బడ్జెట్‌నందు రూ.37,50,000/- కేటాయించుట జరిగినది (Code 230-40-02).

కావున, పై విధముగా 4 వాటర్ ట్రాన్స్‌పోర్టు వెహికల్స్‌ను అద్దె ప్రాతిపదికన సప్లై చేయుటకుగాను సంవత్సరమునకు అగు మొత్తము రూ.28,66,584/-లను మంజూరు చేయవలసినదిగా స్థాయి సంఘం వారిని కోరుతున్న ఆఫీసు వారి సూచన చదవడమైనది. (ఆర్.సి.హెచ్1-121933/14)

5/1719- విజయవాడ నగరపాలక సంస్థ ఆధీనములోని జిమ్‌లు, స్టేడియంలు మరియు స్విమ్మింగ్ పూల్స్ నందు శిక్షణనిచ్చు నిమిత్తము 21 మంది కోచ్‌లను వివిధ క్రీడల శిక్షణ కొరకు కాంట్రాక్టు పద్ధతిపై నియమించగా అందు నుండి ఒక టెన్నిస్ కోచ్, ఒక జిమ్ కోచ్, ఒక స్విమ్మింగ్ కోచ్, ఒక బాడ్మింటన్ కోచ్, ఒక ఖోఖో కోచ్‌లను వివిధ కారణములపై తొలగించగా ప్రస్తుతము ఈ క్రింద పట్టికలో చూపబడిన 16 మంది క్రీడా శిక్షకులను కాంట్రాక్టు పద్ధతిపై కొనసాగించుట జరుగుచున్నది.

వారి నెలవారి వేతనముల వివరాలు ఈ క్రింద చూపబడినవి:

| క్రమ సంఖ్య | విభాగము | నెల ఒక్కింటికి ఒక్కొక్కరికి | మొత్తం కోచ్‌ల సంఖ్య | నెల ఒక్కింటికి అందరికి | సంవత్సరమునకు |
|---|---|---|---|---|---|
| 1 | జిమ్ మరియు యోగా కోచ్‌లు | 4000 | 12 | 48,000 | 5,76,000 |
| 2 | స్విమ్మింగ్ కోచ్ | 5000 | 3 | 15,000 | 1,80,000 |
| 3 | హాకీ కోచ్ | 5000 | 1 | 5,000 | 60,000 |
| మొత్తము | | | 16 | 63,000 | 8,16,000 |

సదరు కోచ్‌ల పారితోషికము నిమిత్తం 2014-15 సంవత్సరమునకు ఆమోదించబడిన బడ్జెట్ నందు తగు ఏర్పాటు చేయటమైనది.

పైన తెలుపబడిన కోచ్‌లను 2006వ సంవత్సరము నుండి వారి కాల పరిమితిని దప దఫాలుగా పొడిగించుట జరుగుచున్నది. ప్రస్తుతము స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.1541, తేది: 20-12-2013 ద్వారా ఆగష్టు-2013 నుండి డిసెంబర్-2013 వరకు పొడిగించడమైనది. సదరు కోచ్‌ల అవసరము ఆవశ్యమైనందున సాధారణ షరతులకు లోబడి వారి నియామకపు కాల పరిమితి జనవరి-2014 నుండి డిసెంబరు-2014 వరకు పొడిగించుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.
(Rc.Sports-55316/2006).

6/1720- విజయవాడ నగరపాలక సంస్థ ఆధీనములోని వివిధ స్టేడియంలు, స్విమ్మింగ్ పూల్స్ మరియు ఇతర క్రీడా ప్రాంగణముల యందు వివిధ పనులు అనగా శుభ్రపరచుట, శానిటేషన్, కాపలా విధులు నిర్వర్తించుటకుగాను శాశ్వత ఉద్యోగుల కొరకు కారణముగా కావలసిన సిబ్బందిని సమకూర్చుకొనుటకుగాను 10 మందితో కూడిన 'రాజీవ్ స్విమ్మింగ్ పూల్ CMEY గ్రూప్' మరియు 12 మందితో కూడిన 'పండు యువజన సంఘం గ్రూపు'లను వరుసగా 2004, 2005 సంవత్సరములలో నగరపాలక సంస్థ UCD విభాగము ద్వారా నియమించడమైనది. వీరికి అదనముగా ముగ్గురు వర్కర్లను 2010వ సంవత్సరములో కాంట్రాక్ట్ పద్ధతిపై నియమించుట జరిగినది. సదరు వర్కర్లు నియామకపు తేదీ నుండి నగరపాలక సంస్థ క్రీడా విభాగము నందు వివిధ ప్రదేశములలో పనిచేయుచున్నారు. కాంట్రాక్ట్ పద్ధతిపై నియమించిన ముగ్గురిలో ఒకరు మరణించగా ఆ ఖాళీ పూరించక పోవుటచేత ప్రస్తుతము ఇద్దరు వర్కర్లు మాత్రమే పనిచేయుచున్నారు.

వీరి వేతనముల కొరకు మనిషి ఒక్కింటికి రూ.6,700/-లు చొప్పున 24 మందికి నెల ఒక్కింటికి రూ.1,60,800/-లు చొప్పున ఒక సంవత్సరమునకు రూ.19,29,600/-లు బడ్జెట్ నందు ఆమోదము పొందడమైనది.

పైన చెప్పబడిన రెండు CMEY గ్రూప్ వర్కర్లు 22 మంది మరియు కాంట్రాక్ట్ వర్కర్లు ఇద్దరు అగ్రిమెంటు కాల పరిమితి మార్చి 2014తో ముగియుచున్నందున, మరియు ప్రస్తుతము సదరు పనివారల అవసరము మిక్కిలిగా వున్నందున, 10 మందితో కూడిన 'రాజీవ్ స్విమ్మింగ్ పూల్ CMEY గ్రూప్', 12 మందితో కూడిన 'పండు యువజన సంఘం గ్రూప్' మరియు ఇద్దరు కాంట్రాక్ట్ వర్కర్ల అగ్రిమెంటు కాల పరిమితి మరియొక సంవత్సరము అనగా మార్చి 2015 వరకు ఇతర నిబంధనలకు లోబడి పొడిగించుటకుగాను అనుమతి కోరుచున్న ఆఫీసు వారి సూచన చదవడమైనది.
(Rc.Sports-47802/2004).

7/1721- విజయవాడ నగరపాలక సంస్థలో ప్రస్తుతం ఉన్న Computer అప్లికేషన్స్, Modules ఆఫీసు అవసరములకు కావలసిన విధముగా వినియోగించుకొనుటకు / మార్పు చేసుకొనుటకు మరియు Development చేయుటకు, వాటిని GIS/MIS Soft ware కు అనుసంధానించుటకు, జె.యన్.యన్.యు.ఆర్.యం. స్కీమ్ ద్వారా చేపట్టవలసిన పథకముల అమలుకు కావలసిన Modules Development చేయుటకు అనుభవము గల System Analyst/ Sr.Software Engineer అవసరము ఉన్న కారణముగా స్థాయి సంఘము తీర్మానము నెం.1311, ది.25.04.2013 ప్రకారము శ్రీ లియఖత్ ఆలీ అహమ్మద్ షేక్, గారిని, నెలకు రూ.39,000 లు రెమ్యూనరేషన్ చెల్లించుటకు కాంట్రాక్టు పద్ధతిపై విజయవాడ నగరపాలక సంస్థ నందు Sr.Software Engineer గా ఒక సంవత్సరముపాటు అనగా ది.16.04.2013 నుండి 15.04.2014 వరకు అనుమతించడమైనది.

సదరు Sr.Software Engineer గారి సేవలు ఆఫీసునకు అత్యంత ఆవస్యకతతో కూడుకొని వున్న కారణముగా శ్రీలియఖత్ ఆలీ అహమ్మద్ షేక్, గారి యొక్క కాంట్రాక్టు పిరియడ్ ఆయన అభ్యర్ధనమేర ది.16.04.2014 నుండి ది.15.04.2015 వరకు మరొక సంవత్సరము పాటు పూర్వపు నిబంధనలకు లోబడి పొడిగించుటకు మరియు వారికి ప్రస్తుతము చెల్లించుచున్న రెమ్యూనరేషన్ నెల ఒకటికి రూ.39,000/- లపై 10% పెంచి రూ.42,900/- చెల్లించు ప్రాతిపదికన వారి సేవలను మరియొక సంవత్సరముపాటు పొడిగించుటకుగాను స్థాయీసంఘము వారి ఆమోదము కొరకు వుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.
(ఆర్.సి.సి6-25308/02)

8/1722- శ్రీ యమ్.రాఘవేంద్రరావు, రిటైర్డు వర్క్ ఇన్స్పెక్టరు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు ది.13-09-2013 నుండి ది.25-09-2013 వరకు తను ట్రీట్మెంటు నిమిత్తము పూర్ణ హార్ట్ ఇన్స్టిట్యూట్, విజయవాడ నందు ఇన్పేషంటుగా చేరి "Coronary Artery Disease, Troponin T Positive, Ischamia Induced LVF, Copd – Old Pulmonary Koch's,

Post Ventilatory Support Diabetic"కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.87,723/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యూకేషన్, హైదరాబాదు వారికి పంపగా వారు వారి యొక్క లేఖ L.Dis.No.8732(1)/MA-E/2014, dt.14-04-14 నందు శ్రీయమ్.రాఘవేంద్రరావు, రిటైర్డు వర్క్ ఇన్‌స్పెక్టరు, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.75,523/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. &F.W(K1) డిపార్టుమెంటు, ది.15-03-2005, జి.వో.యం.యస్. నెం.180, హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-05-2006, జి.వో.యం.యస్. నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms.No.397 HM&FW(K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యూకేషన్, హైదరాబాదు వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.75,523/-లను (డెబ్బై ఐదు వేల ఐదువందల ఇరవై మూడు రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ యమ్.రాఘవేంద్రరావు, రిటైర్డు వర్క్ ఇన్‌స్పెక్టరు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూవచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.(Rc.C11-102862/2014)

9/1723- శ్రీ కె.నాగేశ్వరరావు, రిటైర్డు సీనియర్ అసిస్టెంట్, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు ది.02-06-2013 నుండి ది.27-11-2013 వరకు తను ట్రీట్‌మెంటు నిమిత్తము డా.రమేష్ కార్డియాక్ & మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, విజయవాడ నందు ఇన్‌పేషంటుగా చేరి "CAD, S/P CDRT (2004) TVF" కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.17,835/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No. 5449/MR/G6II/2013, dt.01-02-2014 నందు శ్రీ కె.నాగేశ్వరరావు, రిటైర్డు సీనియర్ అసిస్టెంట్, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.17,635/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. & F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం.యస్.నెం.180, హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు. (K1)డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం.యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms.No.397 HM & FW(K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.17,635/-లను (పదిహేడు వేల ఆరు వందల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ కె.నాగేశ్వరరావు, రిటైర్డు సీనియర్ అసిస్టెంట్ విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూవచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.(Rc.C11-158337/2013)

10/1724- శ్రీకె.వెంకటేశ్వర్లు, రిటైర్డు డ్రైవర్, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు ది.24-07-2013 నుండి ది.07-08-2013 వరకు తను ట్రీట్‌మెంటు నిమిత్తము ఆంధ్ర హాస్పిటల్, విజయవాడ నందు ఇన్‌పేషంటుగాచేరి "Ca.Stomach with Cholelithiasis" కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.1,32,131/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యూకేషన్, హైదరాబాదు వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.6542(1)/MA-E/2014, dt.13-03-2014 నందు శ్రీకె.వెంకటేశ్వర్లు, రిటైర్డు

డ్రైవర్, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.1,27,781/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.15-03-2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-05-2006, జి.వో.యం. యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms.No.397 HM&FW(K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యూకేషన్, హైదరాబాదు వారు స్క్రుటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.1,27,781/-లను (ఒక లక్షా ఇరవై ఏడువేల ఏడువందల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీకె.వెంకటేశ్వర్లు, రిటైర్డు డ్రైవర్ విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూవచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.(Rc.C11-100515/2014)

11/1725- శ్రీయన్.వెంకటేశ్వరరావు, రిటైర్డు అక్కౌంటెంట్, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు ది.28-09-2013 నుండి ది.28-09-2013 వరకు తను ట్రీట్‌మెంటు నిమిత్తము వాసన్ కంటి హాస్పిటల్, విజయవాడ నందు ఇన్‌పేషంటుగా చేరి "Right Eye Cataract" కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.28,434/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్క్యూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.46/MR/G6II/14, dt.07-03-2014 నందు శ్రీయన్.వెంకటేశ్వరరావు, రిటైర్డు అక్కౌంటెంట్ విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.10,000/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. & F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం. యస్. నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms.No.397 HM&FW(K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రుటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.10,000/-లను (పది వేల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీయన్.వెంకటేశ్వరరావు, రిటైర్డు అక్కౌంటెంట్ విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూవచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C11-159429/2013)

12/1726- శ్రీయస్.సుబ్బారావు, రిటైర్డు సీనియర్ అసిస్టెంట్, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు ది.25-11-2013 నుండి ది.26-11-2013 వరకు తను ట్రీట్‌మెంటు నిమిత్తము చైతన్య కంటి హాస్పిటల్, విజయవాడ నందు ఇన్‌పేషంటుగా చేరి "Left Eye Cataract" కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.22,000/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్క్యూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.46/MR/G6II/14, dt.07-03-2014 నందు శ్రీయస్.సుబ్బారావు, రిటైర్డు సీనియర్ అసిస్టెంట్, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.10,000/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. &F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1)డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం. యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు

G.O.Ms.No.397 HM&FW(K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.10,000/-లను (పది వేల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీయస్.సుబ్బారావు, రిటైర్డు సీనియర్ అసిస్టెంట్ విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూవచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.(Rc.C11-100916/2014)

13/1727- శ్రీ బి.రవికుమార్ తన అర్జీ నందు వారి తల్లి అయిన లేటుబి.లక్ష్మి గారికి ది.23-08-2013 నుండి ది.05-09-2013 వరకు "Communicating hydrocephalus; TB Meningitis" నిమిత్తము మణిపాల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, తాడేపల్లి, గుంటూరు జిల్లా నందు ఇన్‌పేషంటుగా చేరి ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.1,44,669/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ది డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యూకేషన్, హైదరాబాదు వారు వారి యొక్క లేఖ L.Dis.No.147(1)/MA-D/2014, Dt.11-03-14 నందు శ్రీ బి.రవికుమార్, M/o లేటు బి.లక్ష్మి, రిటైర్డ్ కేర్‌టేకరు వారికి చెల్లించవలసిన మొత్తము రూ.1,00,000/-ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.&F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం.యస్. నెం. 180, హెచ్.యం. అండ్‌యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం.యస్. నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007ల ననుసరించి సిఫార్సు చేసినారు.

ది డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యూకేషన్, హైదరాబాదు వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.1,00,000/-లను (ఒక లక్షా రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ బి.రవికుమార్, M/o లేటు బి.లక్ష్మి, రిటైర్డ్ కేర్‌టేకరు వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C11-152719/2013).

14/1728- శ్రీ డి.కృష్ణారావు, మజ్దూరు వారు అర్జీనందు తన భార్యకి "Osteoarthritis of Left Knee" చికిత్స నిమిత్తము అపోలో హాస్పిటల్స్, సికింద్రాబాదు నందు ది.03-07-2013 నుండి ది.08-08-2013 వరకు ట్రీట్‌మెంట్ చేయించుకున్నట్లు తెలియపర్చుచూ, సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.2,61,001/- రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము డైరక్టరు ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషను, హైదరాబాదు వారికి పంపగా, డైరక్టరు ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషను, హైదరాబాదు వారు వారి యొక్క లేఖ యల్.డిస్.నెం.255(1)/MA-E/2014, Dt.10-02-2013 నందు శ్రీడి.కృష్ణారావు, మజ్దూరుకు రూ.1,56,000/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005 ననుసరించి సిఫార్సు చేసినారు.

కనుక, డైరక్టరు ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషను, హైదరాబాదు వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.1,56,000/-లను (ఒక లక్షా యాభై ఆరు వేల రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు క్రింద శ్రీడి.కృష్ణారావు, మజ్దూరు

వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C4-141428/2013).

15/1729- శ్రీ పి.వెంకటేశ్వరరావు, వర్కు ఇన్స్పెక్టరు ది.16-12-2013న గల అర్జీనందు తను "Hypertension and Chronic Kidney Disease" నిమిత్తము నాగార్జున హాస్పటల్, కానూరు, విజయవాడ నందు ది.20-05-2013 నుండి ది.01-10-2013 వరకు ఔట్పేషెంటుగా చికిత్స చేయించుకొనినందున వైద్యము నిమిత్తము ఖర్చుచేసిన మొత్తము రూ.4,718/-లు రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ ఆర్.సి.నెం.5418/MR/G6-II/14, తేది.19-02-2014 నందు శ్రీ పి.వెంకటేశ్వరరావు, వర్కు ఇన్స్పెక్టరుకు మెడికల్ ఖర్చుల క్రింద రూ.4,518/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.03.2005, జి.వో.యం.యస్. నెం.403, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటుల ననుసరించి సిఫార్సు చేసినారు.

సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.4,518/-లను (నాలుగు వేల ఐదు వందల పద్దెనిమిది రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ పి.వెంకటేశ్వరరావు, వర్కు ఇన్స్పెక్టరుకు చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C5-157450/2013).

16/1730- శ్రీ బి.శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంటు నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారు ది.03-05-2013న "Right Sided Vaginal Hydrosol operation" ట్రీట్మెంటు నిమిత్తము ఎన్.ఆర్.ఐ హాస్పిటల్, మంగళగిరి, గుంటూరు జిల్లా నందు ఇన్పేషంటుగా చేరి ట్రీట్మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.3,411/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ ఆర్సి.నెం.5335/MR/G6-II/14, తేది.21-02-2014 నందు శ్రీ బి.శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంటు, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.3,000/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.3,000/-లను మూడు వేల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ బి.శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంటు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C24-154597/2013)

17/1731- శ్రీమతి యం.హేమలత, రికార్డు అసిస్టెంటు నగరపాలక సంస్థ వారు తేది:18-01-2014 గల అర్జీ నందు చైతన్య హాస్పిటల్, విజయవాడ నందు ది.03-01-2014వ తేదీన "Right Eye Cataract Surgery" చేయించుకొనియున్నాననియు, అందు నిమిత్తము రూ.14,000/-లు ఖర్చుచేసిన మొత్తమును మెడికల్ రీయింబర్సుమెంటు చేయవలసినదిగా కోరుచూ బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ ఆర్‌సి.నెం.136/MR/G6-II/14, తేది.01-05-2014 నందు శ్రీమతి యం.హేమలత, రికార్డు అసిస్టెంటు, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.10,000/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.10,000/-లను (పది వేల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీమతి యం.హేమలత, రికార్డు అసిస్టెంటు, విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C24-102574/2014)

18/1732- శ్రీ ఎస్.యమ్.సుభాని, జూనియర్ అసిస్టెంటు నగరపాలక సంస్థ వారు తేది:26-12-2013 గల అర్జీ నందు మణిపాల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, తాడేపల్లి, గుంటూరు జిల్లా నందు ది.16-11-2013 నుండి ది.20-11-2013 వరకు "Fracture upper end Rt.humerus" చేయించుకొనియున్నాననియు, అందు నిమిత్తము రూ.82,496/-లు ఖర్చుచేసిన మొత్తమును మెడికల్ రీయింబర్సుమెంటు చేయవలసినదిగా కోరుచూ బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యూకేషన్, హైదరాబాదు వారికి పంపగా వారు వారి యొక్క లేఖ ఎల్.డిస్.నెం.5729(1)MA-B/2014, తేది.05-04-14 నందు శ్రీ ఎస్.యమ్.సుభాని, జూనియర్ అసిస్టెంటు, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.40,641/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. & F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యూకేషన్, హైదరాబాదు వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.40,641/-లను (నలభై వేల ఆరు వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ ఎస్.యమ్.సుభాని, జూనియర్ అసిస్టెంటు, విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C24-159036/2013)

19/1733- శ్రీ సి.హెచ్.వి.డి. నాగేశ్వరరావు, సీనియర్ అసిస్టెంటు వారు ది.12-08-2014న గల అర్జీనందు వారు “Anziogram” ను ది.28-03-2013న కేర్ హాస్పటల్, విశాఖపట్నం నందు చేయించుకొనినందున, వైద్యము నిమిత్తము ఖర్చుచేసిన మొత్తము రూ.10,350/-లు రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, సూపరింటెండెంటు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, విజయవాడ వారు వారి యొక్క లేఖ ఆర్.సి.నెం.5212/MR/ జి.6/II/13, తేది.10-01-2014 నందు ఈ క్రింది తెలిపిన విధముగా శ్రీ సి.హెచ్.వి.డి. నాగేశ్వరరావు, సీనియర్ అసిస్టెంటుకు మెడికల్ ఖర్చుల క్రింద రూ.10,200/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.15.03.2005, జి.వో.యం.యస్. నెం.403, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటుల ననుసరించి సిఫార్సు చేసినారు.

సూపరింటెండెంటు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, విజయవాడ వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.10,200/-లను (పదివేల రెండు వందల రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ సి.హెచ్.వి.డి.నాగేశ్వరరావు, సీనియర్ అసిస్టెంటుకు చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C1-141868/2013)

20/1734- శ్రీ యం.బాబూరావు, బిల్లుకలెక్టరు వారు ది.18-12-2013న గల అర్జీనందు వారికి "diagnosis of CAD, Acute Inferior Wall MI, Normal LV Systolic Function, Cirrhosis of Liver" చికిత్స నిమిత్తము డాక్టర్ రమేష్ కార్డియాక్ మరియు మల్టీస్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ నందు ది.29-05-2013 నుండి ది.01-06-2013 వరకు హాస్పటల్ నందు ట్రీట్‌మెంట్ చేయించుకున్నట్లు తెలియపర్చుచూ, సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.36,243/- రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ 5448/MR/G6II/14, Dt.01-03-2014 నందు శ్రీ యం.బాబూరావు, బిల్లుకలెక్టరుకు రూ.20,708/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005 ననుసరించి సిఫార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.20,708/-లను (ఇరవై వేల ఏడువందల ఎనిమిది రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు క్రింద శ్రీ యం. బాబూరావు, బిల్లుకలెక్టరు వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C7-157837/2013).

21/1735- శ్రీ జి.సత్యనారాయణ, బిల్లు కలెక్టరు వారు ది.17-09-2013న గల అర్జీనందు వారికి "ఎడమ కన్నుకి క్యాటరాక్టు చికిత్స" నిమిత్తము చైతన్య కంటి హాస్పటల్" నందు ది.18-07-2013 నుండి ది.19-07-2013 వరకు హాస్పటల్ నందు ట్రీట్‌మెంట్ చేయించుకున్నట్లు తెలియపర్చుచూ, సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.12,000/- రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా, సూపరింటెండెంటు,

గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ 5210(1)MR/G6II/13, Dt.10-01-2014 నందు శ్రీ జి.సత్యనారాయణ, బిల్లుకలెక్టరుకు రూ.10,000/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005 ననుసరించి సిఫార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.10,000/-లను (పది వేల రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు క్రింద శ్రీ జి.సత్యనారాయణ, బిల్లు కలెక్టరు వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C7-143730/2013).

22/1736- శ్రీ యస్.వి.యస్. సత్యనారాయణ, మోకానిక్ వారికి ది.29-07-2013 నుండి 01-08-2013 వరకు కృష్ణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ సైన్స్ లిమిటెడ్, విజయవాడ నందు గుండె నొప్పికి అయిన వైద్య ఖర్చులను డైరెక్టరు మెడికల్ ఎడ్యుకేషన్, హైదారాబాదు వారి లేఖ ఎల్.డిస్.నెం.60500 (1) MA.C / 2013, తేది.17-02-2014 నందు రూ.1,08,000/- లుగా నిర్ణయించినారు.

పై వెద్య ఖర్చులు శ్రీ యస్.వి.యస్. సత్యనారాయణ, మెకానిక్ వారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.వి1-141831/2013)

23/1737- శ్రీమతి పి.శ్రీమహాలక్ష్మి, ఫ్యామిలీ పెన్షనరు నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు ది.15-02-2014 నుండి ది.22-02-2014 వరకు తను ట్రీట్‌మెంటు నిమిత్తము ప్రవీణ్ కార్డియాక్ సెంటర్, విజయవాడ నందు ఇన్‌పేషంటుగా చేరి "DCMP" కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.47,874/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.227/MR/G6II/13, dt.23-04-2014 నందు శ్రీమతి పి.శ్రీమహాలక్ష్మి, ఫ్యామిలీ పెన్షనరు విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.32,672/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. & F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1)డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం. యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms.No.397 HM&FW(K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.32,672/-లను (ముప్పై రెండు వేల ఆరు వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీమతి పి.శ్రీమహాలక్ష్మి, ఫ్యామిలీ పెన్షనరు విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూవచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.(Rc.F3-109329/2014)

24/1738- శ్రీ పి. రుద్రకుమార్, శానిటరీ మేస్త్రి, కోడ్ నెం. 5236 గారు తన కుమారుడు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తము (IIIrd Ventricular Obstructions with Hydrocodphalus) కృష్ణా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ విజయవాడ నందు

ది.25.04.2013 నుండి ది.27.04.2013 వరకు చికిత్స పొందుట వలన రూ.88,265/- లు ఖర్చు అయినదనియూ సదరు మొత్తమును రీయింబర్సుమెంటుగా మంజూరు చేయుటకు కోరుచూ సంబంధిత మెడికల్ బిల్లులను దాఖలు పరచినారు. సదరు బిల్లులను స్క్రూటిని నిమిత్తము డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ వారికి పంపగా వారి లేఖ నెం.60(1)/MA-E/2014, తేది.05.03.2014 నందు వారికి చెల్లించవలసిన మొత్తము రూ.86,156/- లుగా సిపార్సు చేయడమైనది.

కావున సదరు మొత్తము రూ.86,156/-లు శ్రీ పి. రుద్రకుమార్, శానిటరీ మేస్త్రి, కోడ్ నెం.5236 గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. *( Rc.F2-152094/2013 )*

25/1739- ది.03-11-2013న చనిపోయిన శ్రీ శీలం దుర్గాప్రసాద్, పి.హెచ్.వర్కరు గారి భార్య అయిన శ్రీమతి శీలం రాధా గారికి ది జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.యస్.ఎ. 004312/P2/314/2013-2014, dt.10-4-2014 నందు ఈ దిగువ తెలిపిన పదవీ మరణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు.

1. పదవీ మరణ పారితోషకము రూ. 1,20,546/-లు ఒకే మొత్తముగాను,
2. కుటుంబ పింఛను నెలకు రూ.4100/-లు చొప్పున ది. 04-11-2013 నుండి ది.03-11-2020 వరకు ఆ తదుపరి ది. 04-11-2020 నుండి నెలకు రూ.3350/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు చెల్లించవలయును.

కావున, సదరు కుటుంబ పింఛను లాభములు శ్రీమతి శీలం రాధా గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.F3-103864/2014)

26/1740- ది.31-07-2000 న రిటైరు అయిన శ్రీ శెట్టి చెన్నయ్య, రిటైర్డు శానిటరీ ఇన్స్పెక్టరు గారికి ది జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం. యస్.ఎ. No. 4306/P2/175/2013-14, dt.28-2-2014 నందు ఈ దిగువ తెలిపిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు.

1. పదవీ విరమణ పింఛను నెలకు రూ.4500/-లు చొప్పున ది 01-08-2000 నుండి.

2. పదవీ విరమణ పారితోషకము రూ.1,48,500/-లు ఒకే మొత్తముగాను,

సదరు రిటైర్డు శానిటరీ ఇన్స్పెక్టరు గారిపై ఎ.సి.బి కేసు పెండింగులో ఉన్నందున పదవీ విరమణ పారితోషకము చెల్లించడం జరిగియుండలేదు. గవర్నమెంటు వారి ఉత్తర్వులు నెం.G.o.Rt.No.1850, dt.24-12-2013 ప్రకారము శ్రీ శెట్టి చెన్నయ్య, రిటైర్డు శానిటరీ ఇన్పెక్టరు గారిపై మోపబడిన ఎ.సి.బి.కేసులు వగైరా రద్దు చేయడమైనదనియూ, కావున ఆయనకు చెల్లించవలసిన రెటైర్మెంటు పారితోషికములు అన్నియూ వెంటనే చెల్లించవలసినదిగా ఆదేశించియున్నారు. సదరు శానిటరీ ఇన్స్పెక్టరు గారి పదవీ విరమణ పారితోషికము చెల్లింపు విషయముపై గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించగా సదరు ట్రిబ్యునల్ వారు వారి ఉత్తర్వులు, సి.ఏ.నెం.1539/2013, Dt.17-2-2014 నందు సదరు శానిటరీ ఇన్స్పెక్టరు గారికి రిటైరుమెంటు పారితోషికములన్నియూ ది.18-3-2014లోపుగా చెల్లించవలసినదిగా ఆదేశించియున్నారు. లేనియెడల కోర్టు ధిక్కార నేరము క్రింద పరిగణించబడునని ఆదేశించియున్నారు. సదరు ట్రిబ్యునల్ వారి ఆదేశముల ప్రకారము శ్రీ శెట్టి చెన్నయ్య గారికి రిటైరుమెంటు పారితోషికముల మొత్తము రూ.19,55,718/- లను చెక్కు నెం.501541 Dt. 14-3-2014 ద్వారా మొత్తము చెల్లించడం జరిగినది. సదరు విషయమును గవర్నమెంటు వారికి మరియు గౌరవనీయ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ వారికి తెలియపరచగా సదరు విషయము రద్దు చేయడం జరిగినది. కావున సదరు ఆఫీసు వారు తీసుకున్న చర్యను రాటిఫై (క్రమబద్దము) చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.F3-13905/2000)

27/1741- ది.30-06-2013న రిటైరు అయిన శ్రీమతి మాడుగుల సింహాచలం, పబ్లిక్ హెల్త్ వర్కరు గారికి ది జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.యస్.ఎ. 004299/P2/44/2013-14, dt.25-01-2014 నందు ఈ దిగువ తెలిపిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు.

1. పదవీ విరమణ పింఛను నెలకు రూ.8525/-లు చొప్పున ది.1-7-2013 నుండి.
2. పదవీ విరమణ పారితోషకము రూ.4,35,452/-లు ఒకే మొత్తముగాను,
3. కుటుంబ పింఛును నెలకు రూ.8525/-లు చొప్పున పింఛనుదారు మరణించిన తదుపరి 7 లేక 5 సంవత్సరముల వరకు లేదా ది.30-06-2018 వరకు ఆ తదుపరి ది.1-7-2018 నుండి నెలకు రూ.5115/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు చెల్లించవలయును.

కావున, సదరు పింఛను లాభములు శ్రీమతి మాడుగుల సింహాచలం, పబ్లిక్ హెల్త్ వర్కరునకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.F3-137426/2013)

28/1742- ది.24-08-2013న చనిపోయిన శ్రీ మాతంగి శౌరి, శానిటరీ మేస్త్రీ గారి భార్య అయిన శ్రీమతి మాతంగి తిరుమల గారికి ది జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.యస్.ఎ. 004307/P2/168/2013-2014, dt.28-02-2014 నందు ఈ దిగువ తెలిపిన పదవీ మరణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు.

1. పదవీ మరణ పారితోషకము రూ.1,34,921/-లు ఒకే మొత్తముగాను,
2. కుటుంబ పింఛను నెలకు రూ.4470/-లు చొప్పున ది.25-08-2013 నుండి ది.24-8-2020 వరకు ఆ తదుపరి ది. 25-08-2020 నుండి నెలకు రూ. 3350/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు చెల్లించవలయును.

కావున, సదరు కుటుంబ పింఛను లాభములు శ్రీమతి మాతంగి తిరుమల గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.F3-157723/2013)

29/1743- శ్రీ పి.రామారావు, రిటైర్డు పార్కు సూపర్‌వైజరుకు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.004310/P.2/297/2014-15, తేది.09-04-2014 నందు ఈ దిగువ తెల్పిన ప్రొవిజినల్ పింఛను లాభములను సిఫార్సు చేసినారు.

1) ప్రొవిజినల్ పింఛను రూ.8,183/-ల చొప్పున ది.01-01-2012వ తేది నుండి,

కావున సదరు ప్రొవిజినల్ పింఛను లాభములను శ్రీ పి.రామారావు, రిటైర్డు పార్కు సూపర్‌వైజరుకు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-157340/2012)

30/1744- శ్రీమతి షేక్ ఆసియా బేగం, స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన గార్డినరుకు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలిపట్నం వారి లేఖ నెం.004305/P.2/167/2013-14, తేది.25-02-2014 నందు ఈ దిగువ తెల్పిన పింఛను లాభములను సిఫార్సు చేసినారు.

1) స్వచ్ఛంధ పదవీ విరమణ పింఛను రూ.4,337/-ల చొప్పున ది.01-11-2013 నుండి,

2) స్వచ్ఛంధ పదవీ విరమణ పారితోషకము రూ.2,33,739/-లు ఒకే మొత్తముగాను,

కావున సదరు స్వచ్ఛంధ పదవీ విరమణ పించను లాభములను శ్రీమతి షేక్ ఆసియా బేగం, స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన గార్డినరుకు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C11-154705/2013)

31/1745- ది.31-03-2014 వ తేదీన పదవీ విరమణ చేసిన శ్రీ పి.బాబూరావు, రిటైర్డు హెల్పర్‌కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.004315/P.2/371/2014-15, తేది.03-05-2014 నందు ఈ దిగువ తెల్పిన పించను లాభములను సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పించను రూ.6,305/-ల చొప్పున ది.01-04-2014 నుండి,
2) పదవీ విరమణ పారితోషకము రూ.3,39,822/-లు ఒకే మొత్తము గాను,
3) కుటుంబ పింఛను రూ.6,305/-, పింఛను దారుడు మరణించిన తేదీ నుండి 7 లేక 5 సంవత్సరముల తర్వాత లేదా ది.14-03-2019 వరకు ఏది ముందైతే అంతవరకు, ఆ తదుపరి ది:15-03-2019 నుండి నెలకు రూ.4,458/-చొప్పున చెల్లించబడును.

కావున సదరు పదవీ విరమణ పించను లాభములను శ్రీ పి.బాబూరావు, రిటైర్డు హెల్పర్‌కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-101781/2014)

32/1746- శ్రీ జి.సూర్యనారాయణ, స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన గార్డినరుకు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.004311/P.2/294/2014-15, తేది.09-04-2014 నందు ఈ దిగువ తెల్పిన పించను లాభములను సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పించను రూ.5,692/-ల చొప్పున ది.01-07-2013 నుండి,
2) పదవీ విరమణ పారితోషకము రూ.3,06,804/-లు ఒకే మొత్తము గాను,
3) కుటుంబ పింఛను రూ.5,692/-ల చొప్పున పింఛనుదారుడు మరణించిన తేది నుండి 7/5 సంవత్సరముల వరకు లేదా ది:30-06-2020 వరకు, ఆ తదుపరి ది:01-07-2020 నుండి రూ.4,078/-ల చొప్పున చెల్లించబడును.

కావున సదరు పదవీ విరమణ పించను లాభములను శ్రీజి.సూర్యనారాయణ, స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన గార్డినరుకు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C11-103537/2014)

33/1747- శ్రీ పి.రాజ గోపాలరావు, రిటైర్డు వర్క్ ఇన్‌స్పెక్టరు, పి.పి.ఓ.నెం.3085కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.004200/P2/325/2014-15, Dt.10-04-2014, నందు ఈ దిగువ తెల్పిన రివైజ్డు గ్రాట్యూటీ కమ్యూటెడ్ పింఛను లాభములను సిఫార్సు చేసినారు.

1) సవరించిన పదవీ విరమణ పారితోషికము రూ.3,08,016 - 3,51,728 = 16,288/-లు ఒకే మొత్తముగాను.
2) కమ్యూటేడ్ వాల్యూ రూ.2,89,503/-లు ఒకే మొత్తముగాను,
3) కమ్యూటెడ్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గాని, లేదా కమ్యూటెడ్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ ఏది ముందయితే అప్పటి నుండి తన

పింఛను రూ.7,205/-ల నుండి రూ.2,882/-లు మినహాయింపు చేసి మిగిలిన రూ.4,323/-లు చెల్లించబడును.

కావున సదరు పించను లాభములు శ్రీ పి.రాజ గోపాలరావు, రిటైర్డు వర్కు ఇన్స్పెక్టరుకు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-125933/2013).

34/1748- శ్రీ పి.భాస్కరరావు, రిటైర్డు పైప్‌లైన్ ఫిట్టర్‌కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.004313/P.2/324/2014-15, తేది.10-04-2014 నందు ఈ దిగువ తెల్పిన పింఛను లాభములను సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పించను రూ.8,525/-ల చొప్పున ది.01-04-2014 నుండి,

2) పదవీ విరమణ పారితోషకము రూ.4,59,525/-లు ఒకే మొత్తము గాను,

3) కుటుంబ పింఛను రూ.8,525/-, పింఛను దారుడు మరణించిన తేదీ నుండి 7 లేక 5 సంవత్సరముల తర్వాత లేదా ది.16-03-2021 (65 సంవత్సరములు వచ్చు వరకు) ఏది ముందయితే అంతవరకు తదుపరి తేది.17-03-2021 నుండి నెలకు రూ.5,115/-చొప్పున చెల్లించబడును.

కావున సదరు పదవీ విరమణ పించను లాభములను శ్రీ పి.భాస్కరరావు, రిటైర్డు పైప్‌లైన్ ఫిట్టర్‌కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C11-100114/2014)

35/1749- ది.30-04-2014 వ తేదీన పదవీ విరమణ చేసిన శ్రీ కె.రామమోహనరావు, రిటైర్డు సీనియర్ అసిస్టెంట్‌కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.004318/P.2/436/2014-15, తేది.16-05-2014 నందు ఈ దిగువ తెల్పిన పించను లాభములను సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పించను రూ.11,825/-ల చొప్పున ది.01-05-2014 నుండి,
2) పదవీ విరమణ పారితోషకము రూ.6,37,412/-లు ఒకే మొత్తము గాను,
3) కుటుంబ పింఛను రూ.11,825/-, పింఛను దారుడు మరణించిన తేదీ నుండి 7 లేక 5 సంవత్సరముల తర్వాత లేదా ది.15-04-2021 వరకు ఏది ముందైతే అంతవరకు, ఆ తదుపరి ది:16-04-2021 నుండి నెలకు రూ.7,095/-చొప్పున చెల్లించబడును.

కావున సదరు పదవీ విరమణ పించను లాభములను శ్రీ కె.రామమోహనరావు, రిటైర్డు సీనియర్ అసిస్టెంట్‌కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆపీసు సూచన చదవడమైనది.

(Rc.C11-107380/2014)

36/1750- శ్రీ యమ్.ఏడుకొండలు, రిటైర్డు డ్రైవరు, పి.పి.ఓ.నెం.3094కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.004139/P2/335/2014-15, Dt.23-04-2014, నందు ఈ దిగువ తెల్పిన కమ్యూటెడ్ పించను లాభములను సిఫార్సు చేసినారు.

1) కమ్యూటేడ్ వాల్యూ రూ.3,82,723/-లు ఒకే మొత్తముగాను,

2) కమ్యూటెడ్ వాల్యూ మంజూరు చేయబడి పించనుదారుకు చెల్లించిన తేదీ నుండి గాని, లేదా కమ్యూటెడ్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.9,525/-ల నుండి రూ.3,810/-లు మినహాయింపుచేసి మిగిలిన రూ.5,715/-లు చెల్లించబడును.

కావున సదరు పించను లాభములు శ్రీ యమ్.ఏడుకొండలు, రిటైర్డు డ్రైవరుకు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-123844/2013).

37/1751- శ్రీ సి.హెచ్.శివనాగేశ్వరరావు, రిటైర్డు గ్రేడ్-1 ఎలక్ట్రీషియన్, పి.పి.ఓ.నెం.3095కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.004130 / P2/ 334/ 2014-15, Dt.23-04-2014, నందు ఈ దిగువ తెల్పిన కమ్యూటెడ్ పించను లాభములను సిపార్సు చేసినారు.

1) కమ్యూటేడ్ వాల్యూ రూ.5,28,378/-లు ఒకే మొత్తముగాను,

2) కమ్యూటెడ్ వాల్యూ మంజూరు చేయబడి పించనుదారుకు చెల్లించిన తేదీ నుండి గాని, లేదా కమ్యూటెడ్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.13,150/-ల నుండి రూ.5,260/-లు మినహాయింపు చేసి మిగిలిన రూ.7,890/-లు చెల్లించబడును.

కావున సదరు పించను లాభములు శ్రీ సి.హెచ్.శివనాగేశ్వరరావు, రిటైర్డు ఎలక్ట్రీషియన్‌కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-127574/2013).

38/1752- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని షాపింగు కాంప్లెక్సు నెం.47 అనగా NTR కాంప్లెక్సు ప్రక్కన గల షాపు నెం.1కి ది.13-03-2008 నుండి 12-03-2011 వరకు లీజుకాలము నెలకు అద్దె రూ.1,777/- అమలులో ఉండగా విజయవాడ నగరపాలక సంస్థ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఆదాయ వనరులు సమకూర్చుకొనుటకుగాను సదరు షాపునకు నెలసరి అద్దె రూ.1,777/-ల నుండి రూ.10,000/-లకు పెంపుదల చేయుటకుగాను స్థాయీ సంఘమువారి తీర్మానము నెం.76, ది.24-11-2010 ద్వారా నిర్ణయించియున్నారు.

సదరు లీజుదారుల యొక్క లీజు ది.12-03-2011తో పూర్తి అయినప్పటికినీ తదుపరి లీజు పొడిగింపని కారణముగాను మరియు విజయవాడ నగరపాలక సంస్థ అధికారులు లీజు ప్రాంగణమును ఖాళీ చేయవలసినదిగా తెలియపర్చిన కారణముగా లీజుదారులు గౌరవ హైకోర్టు నందు W.P No.2130 of 2012ను దాఖలు పర్చినారు.

గౌరవనీయులైన హైకోర్టు వారు W.P No.2130 of 2012 ది.31-01-2012 ద్వారా జారీ చేసిన ఉత్తర్వుల నందు రెస్పాండెంట్ కార్పోరేషన్ వారు రూల్సును అనుసరించి పిటిషన్‌దారులు విజయవాడ నగరపాలక సంస్థకు సమర్పించిన ది.02-02-2011 మరియు 05-03-2011 గల అర్జీలను ఆమోదించవలసినదిగాను మరియు అప్పటి వరకు వారిని షాపు నుండి ఖాళీ చేయించరాదని పేర్కొనినారు.

ఎస్టేట్ విభాగములోని లీజుల విషయమై కోర్టును ఆశ్రయించిన లీజుదారులకు అప్పటి కమీషనరు ది.08-05-2013న ఒక సమావేశము నిర్వహించి స్థాయీ సంఘము వారు తీర్మానము నెం.76, తేది.24-11-2010 ద్వారా శ్రీమతి వి.లక్ష్మి మరియు శ్రీమతి సి.హెచ్ మల్లేశ్వరిల షాపునకు పెంపుదల చేసిన అద్దె రూ.10,000/-ల నుండి రూ.4,400/-లకు తగ్గించుటకు నిర్ణయించినందున

కాంప్లెక్సు నెం.47లోని షాపు నెం.1కి నిర్ణయించిన నెలసరి అద్దె రూ.10,000/-ను రూ.4,400/-గాను తగ్గించుటకుగాను మరియు వారు షాపు లీజును 13-3-2011 నుండి 12-3-2014కు పొడిగింపుకు అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవటమైనది. (ఆర్.సి.ఎన్3-105800/14)

39/1753- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఐ.జి.యం.యస్ కాంప్లెక్సు లీజుకివ్వబడిన, ఈ క్రింది పట్టికలో పేర్కొన్న లీజుదారుని 3 సం.ల లీజుకాలము పూర్తి అయినందున మరియు వారి ప్రస్తుత లీజు 12 సం.ల లోపున ఉండి, గుడ్‌విల్ ఆక్షను ద్వారా షాపు / షాపులను మొదటిసారి కేటాయింపు చేయబడినందున, జి.ఓ.ఆర్.టి. నెం.535 ఎం.ఎ., ది.08-07-1998 మరియు జి.ఓ.ఆర్.టి. నెం.791 ఎం.ఎ., ది.01-07-2002 ననుసరించి ప్రస్తుతమున్న అద్దెపై, 33 1/3% అద్దె పెంపుదల చేసి, లీజును మరి మూడు సం.ల కాలమునకు ఈ క్రింది పట్టికలో పేర్కొనిన వివరముల ప్రకారము పొడిగించుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీసు వారి సూచన చదవటమైనది.

| Sl. No. | Shop No. | Extent of Shop Sq.ft | Name of the Lessee | Lease starting dt. | Present Lease expiry dt. | Lease period to be renewed | Present Rent Rs. | On 33 1/3% rent enhance ment Rs. |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | AB123 | 3330 | M/S. G S R CONSULTAN CY, Pvt.ltd., | 05-04-2007 | 04-04-2013 | 05-04-2013 to 04-04-2016 | 13,400/- | 17,866/- |
| 2 | ABLK | 1489 | P.RAMU | 12-03-2008 | 11-03-2014 | 12-03-2014 to 11-03-2017 | 7,941/- | 10,588/- |
| 3 | ABL5 | 1512 | M.VIJAYA LAKSHMI | 10-04-2007 | 09-04-2013 | 10-04-2013 to 09-04-2016 | 8,800/- | 11,733/- |
| 4 | ABL4 | 840 | M/S.G S R CONSULTAN CY, Pvt.ltd., | 07-08-2006 | 06-08-2012 | 07-08-2012 to 06-08-2015 | 9,733/- | 12,977/- |

(Rc.N5- 22980/2007).

40/1754- విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యానవన విభాగంలో పార్కులు, సెంట్రల్ డివైడర్స్ గ్రీన్ బెల్టులు మరియు ట్రాఫిక్ ఐలాండ్స్ నందు పచ్చదనం నిర్వహణ కొరకు 70 మంది పర్మనెంట్ వర్కర్లు మరియు 22 డ్వాక్రా/సి.యం.ఇవై. గ్రూపుల ద్వారా సుమారు 170 మంది వర్కర్లు విధులు నిర్వహించడం జరుగుచున్నది సదరు వర్కర్లు వివిధ పార్కులనందు పాదులుచేయుట కలుపు మొక్కలు పీకుట, 103 కంప్లయింట్లను పూర్తిచేయుట అవసరమైన చోట్ల కొమ్మలు తొలగించుట, క్రొత్త పార్కులను అభివృద్ధిచేయుట, నర్సరీలలో మొక్కలు పెంచుట, తోట పనులు చేయుట, ఊడ్చుట, ఆకుల చెత్త ఎత్తుట మొదలగు పనులు చేయుదురు

ఉద్యాన వనశాఖ నందు ఉన్న పర్మనెంట్ వర్కర్లు తక్కువగా ఉన్నందున పైన పేర్కొన్న పనులు నిర్వహించుటకుగాను 22 గ్రూపుల ద్వారా సుమారుగా 170 మంది వర్కర్లు పి.ఒ.(యుసిడి) ద్వారా ఎస్.జే.ఎన్.వై నిబంధనలకు అనుగుణముగా గతంలో కేటాయించబడినారు వీరు కార్పోరేషను వారు పొందుపరచిన నియమ నిబంధనలకు లోబడి అంగీకార పత్రము సమర్పించి ఆయా పనులు నిర్వహించడం జరుగుచున్నది. సదరు గ్రూపుల కాలపరిమితి ముగిసినందున31-3-2015 వరకు వారిని కొనసాగించుటకు అనుమతి కోరడమైనది

సదరు వర్కర్లకు గవర్నమెంటు వారి మెమో నెం 2795/G2/2013 యం.ఏ., అండ్ యు.డి.(జి2) డిపార్టుమెంటు, తేది: 22-02-2014 మరియు కౌన్సిల్ వారి తీర్మానము నెం.6/264 తేది:28-02-2014 ననుసరించి కనీస వేతనము రూ.8300/-లు చెల్లించవలసియున్నది. కావున సదరు 22 గ్రూపుల యందు విధులు నిర్వహించుచున్న 170 వర్కర్లకుగాను ఒక సంవత్సర కాలమునకుగాను అనగా ది.1-4-2014 నుండి 31-3-2015 వరకు సుమారుగా రూ.169.32 లక్షలు అంచనా వ్యయం అవసరమగును కనీస వేతనముతోపాటుగా ఇన్సూరెన్సు (ఇ.యస్.ఐ.) మరియు పి.ఎఫ్ లందు యజమాని వాటాతో సహా కలిపి చెల్లించవలసి యున్నది. సదరు ఖర్చు నిమిత్తము 2014-2015 సం బడ్జెట్ అంచనాల యందు **ఎవిన్యూ మరియు తోటల నిర్వహణ పద్దు** క్రింద రూ.187.50లక్షలు కేటాయించడమైనది

కావున సదరు 22 గ్రూపులకు చెందిన 170 మందిని ఒక సంవత్సంకాలము పాటు అనగా ది.1-4-2014 నుండి 31-3-2015 వరకు కొనసాగింపు కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచనను చదవడమైనది. (ఆర్.సి.హెచ్.1-53573 / 04 )

41/1755- శ్రీ పిళ్లా పాపారావు, రిటైర్డు శానిటరీ మేస్త్రీ గారు తన అత్యవసర వైద్య చికిత్స నిమిత్తము ("CAD,S/P CABG") డా. రమేష్ కార్డియాక్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, విజయవాడ నందు ది.8-6-2013 నుండి ది.16-10-2013 వరకు చికిత్స పొందుట వలన రూ.14,986/-లు ఖర్చు అయినదనియూ, సదరు మొత్తమును రీయింబర్సుమెంటుగా మంజూరు చేయుటకు కోరుచూ సంబంధిత మెడికల్ బిల్లులను దాఖలు పరచినారు. సదరు బిల్లులను స్క్రూటిని నిమిత్తము సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు ఉత్తర్వులు ఆర్‌సి.నెం.5259/MR/G6II/13, తేది.17-1-2014 నందు వారికి చెల్లించవలసిన మొత్తము రూ.14,886/-లుగా సిపార్సు చేయడమైనది.

కావున సదరు మొత్తము రూ.14,886/-లు శ్రీ పిళ్లా పాపారావు, రిటైర్డు శానిటరీ మేస్త్రీ గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.F3-151146/13)

42/1756- శ్రీ ఎ.హనుమంతరావు, రిటైర్డు టౌన్ ప్లానింగ్ ఆఫీసరు, పి.పి.ఓ.నెం.____కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.002450 / P2/ 389/ 2014-15, Dt.14-05-2014 నందు ఈ దిగువ తెల్పిన కమ్యూటెడ్ పించను లాభములను సిపార్సు చేసినారు.

1) కమ్యూటేడ్ వాల్యూ రూ.3,51,080/-లు ఒకే మొత్తముగాను,
2) కమ్యూటెడ్ వాల్యూ మంజూరు చేయబడి పించనుదారుకు చెల్లించిన తేదీ నుండి గాని, లేదా కమ్యూటెడ్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.8,738/-ల నుండి రూ.3,495/-లు మినహాయింపు చేసి మిగిలిన రూ.5,243/-లు చెల్లించబడును.

కావున సదరు పించను లాభములు శ్రీ ఎ.హనుమంతరావు, రిటైర్డు టౌన్ ప్లానింగ్ ఆఫీసరుకు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-135952 / 2008).

43/1757- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన భవానిపురం కమ్యూనిటీ హాలును స్వాధీనము చేసిన తేది నుండి ఒక సంవత్సర కాలము లీజుకిచ్చుటకుగాను ది.06-02-2014న గల టెండర్-కం-బహిరంగ వేలము నోటీసును ది.07-02-2014న సాక్షి దినపత్రిక, సిటీ ఎడిషన్ నందు ప్రకటన యివ్వడమైనది. సదరు ప్రకటన ప్రకారము ది.20-02-2014న టెండరు-కం-బహిరంగ వేలమును నిర్వహించడమైనది. సదరు టెండరు వివరములు ఈ క్రింది పట్టిక నందు తెలుపబడినవి.

| వ. నెం | టెండరుదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్‌విల్ రూ. | సీల్డు టెండరులో ఆఫరు చేసిన గుడ్‌విల్ మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫరు చేసిన మొత్తము రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|
